# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 339 | బుధవారం, 06 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com





# కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

**ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం ధర్నా**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం..**
**బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించాలి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఢిల్లీ, ప్రజాస్వరం :**

దేశరాజధానిలో బీసి రిజర్వేషన్ల అంశం హీటెక్కుతోంది. ఏకంగా బీసీల రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ధర్నాకు దిగుతోంది. జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లీడ్ చేయనున్నారు. మరోపక్క ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన ధర్నాలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఇప్పటికే అసెంబ్లీలో బిల్లు చేశారు. రాష్ట్రంలోని బీసీలకు రాజకీయంగా, విద్య ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్ల కోసం వీటిని రూపొందించింది. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్స్ ను గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపించారు. వాస్తవానికి గవర్నర్ కు బిల్లు పంపి 3 నెలలు దాటింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించలేదు పోనీ తిప్పి కూడా పంపలేదు.. దాంతో కావాలని కేంద్రం బీసి రిజర్వేషన్ల బిల్లును ఆపుతుందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తుంది. అయితే, దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ బడుగుబలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎవరెంత మంది ఉంటే వాళ్లకు అంత రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. అయితే, కేంద్రంలో కాంగ్రెస్, ఇండియా మిగతా 2లో..

# 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా



**మొత్తం 13 వేర్వేరు విభాగాల్లో ఈవీసాలు జారీ**
**32 విమానాశ్రయాలు, 6 ఓడరేవుల ద్వారా ప్రవేశానికి అనుమతి**
**ఏప్రిల్-జూన్ మధ్య టూరిస్ట్ వీసా ఫీజుపై ప్రత్యేక రాయితీ**
**పర్యాటకం, వ్యాపారాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం**
**లోక్‌సభకు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**ఢిల్లీ, ప్రజాస్వరం :**

భారత ఈవీసా సౌకర్యాన్ని ప్రస్తుతం 172 దేశాల పౌరులకు అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈవీసా పొందిన విదేశీయులు దేశంలోని 32 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా భారత్‌లోకి ప్రవేశించవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కీలక వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం 13 సబ్ కేటగిరీల్లో ఈవీసాలు జారీ చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. వీటిలో ఈటూరిస్ట్, ఈబిజినెస్, ఈమెడికల్, ఈమెడికల్ అటెండెంట్, ఈకాన్ఫరెన్స్, ఈఆయుష్, ఈఫిల్మ్, ఈస్టూడెంట్ వీసాలు వంటివి ఉన్నాయని మిగతా 2లో..



## అన్న అలా.. తమ్ముడు ఇలా

రాజగోపాల్‌రెడ్డి ఎపిసోడ్‌పై మంత్రి కోమటిరెడ్డి రియాక్షన్
మాటిచ్చిన విషయం నాకు తెలియదని వెల్లడి
నా చేతుల్లో ఏం లేదు.. అధిష్టానం, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు
02



## నేను ఎవరి కాళ్ళు మొక్కను

తనకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు
ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా..
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
02



## కేసీఆర్ కుటుంబం బాధల్లో ఉంది

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన బాలరాజు
తెలంగాణ రాజకీయ పరిస్థితులు మారిపోయాయని వ్యాఖ్య
తనను కాదని ప్రవీణ్ కుమార్‌కు టికెట్ ఇచ్చారని ఆవేదన
గువ్వల బాలరాజు ఫోన్ కాల్ వైరల్
02


02

## మామ డైరెక్షన్.. అల్లుడి యాక్టింగ్!

ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్ఎస్‌కు చులకనభావం
జ్యుడిషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదా?
ప్రజలు ఎన్నికల్లో ఓడగొట్టినా మీలో మార్పు రాదా?
హరీశ్ రావు మాటలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్




## కృష్ణగాడి.. కామ కథా చిత్రమ్!

లైంగిక వేధింపుల కేసులో మరో డ్యాన్స్ మాస్టర్
కూతురు వరుసయ్యే మైనర్‌పై వేధింపులు
పోలీసుల అదుపులో కొరియోగ్రాఫర్ కృష్ణ
విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి
02

## చిరంజీవి నివాసంలో నిర్మాతల భేటీ

**టాలీవుడ్ వేతనాల వివాదంపై రంగంలోకి దిగిన చిరంజీవి**
**ప్రముఖ నిర్మాతలతో తన నివాసంలో ప్రత్యేక సమావేశం**
**30 శాతం వేతనాల పెంపు సాధ్యం కాదన్న నిర్మాతల వాదన**
**షూటింగ్‌లు నిలిచిపోవడంపై మెగాస్టార్ తీవ్ర విచారం**
**కార్మిక సంఘాలతోనూ చర్చించి సమస్యను పరిష్కరిస్తానని హామీ**
**చిరంజీవి మధ్యవర్తిత్వంతో వివాదానికి తెరపడే సూచనలు**




**హైదరాబాద్, ప్రజాస్వరం :**

టాలీవుడ్‌లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న నిర్మాతలు, సినీ కార్మికుల మధ్య వేతనాల వివాదానికి పరిష్కారం చూపేందుకు మెగాస్టార్ చిరంజీవి నడుం బిగించారు. వేతనాల పెంపు విషయంలో సయోధ్య కుదరకపోవడంతో షూటింగ్‌లు నిలిచిపోయిన నేపథ్యంలో, ఆయన ఈ సమస్యను చక్కదిద్దేందుకు మిగతా 2లో..

## రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు

**ఈడీ విచారణకు హాజరైన రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ**
**యెస్ బ్యాంక్ రుణాల కేసులో గంటల తరబడి విచారణ**
**రూ.17,000 కోట్ల నిధుల మళ్లింపు, మోసంపై ప్రధాన ఆరోపణలు**
**డొల్ల కంపెనీల ద్వారా నిధులు మళ్లించారా అనే కోణంలో దర్యాప్తు**
**ఇటీవల ముంబై, ఢిల్లీ కార్యాలయాల్లో ఈడీ సోదాలు**
**సీబీఐ కూడా రంగంలోకి దిగడంతో కేసులో ఉత్కంఠ**




**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ గ్రూప్ (ఆర్ఏఏజీఏ) ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ.17 వేల కోట్ల బ్యాంకు రుణాల మళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించిన మిగతా 2లో..




# ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు

**బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానం తీసుకురావాలి**
**బీహార్‌లో జరిగిన లోపాలను అరికట్టాలి**
**లేదంటే తెలంగాణలో జరిగే ప్రమాదం ఉంది**
**కార్ గుర్తును పోలిన గుర్తులను తక్షణమే తొలగించాలి**
**కేంద్ర ఎన్నికల సంఘంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ**

**ఢిల్లీ, ప్రజాస్వరం :**

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో బాగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు మిగతా 2లో..

## కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిది
రాష్ట్ర భవిష్యత్తు కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్టులను నిర్మించారు
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు


02

## ఉత్తర కాశీలో జలప్రళయం



ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో కుండపోత వర్షం
ఆకస్మిక వరదలకు కొట్టుకుపోయిన ఓ గ్రామం
పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం
ధారాలీ మార్కెట్ ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం
సైన్యం, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు
ముందుగానే అత్యంత భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ
02

# అన్న అలా.. తమ్ముడు ఇలా

- **రాజగోపాల్‌రెడ్డి ఎపిసోడ్‌పై మంత్రి కోమటిరెడ్డి రియాక్షన్**
- **మాటిచ్చిన విషయం నాకు తెలియదని వెల్లడి**
- **నా చేతుల్లో ఏం లేదు.. అధిష్టానం, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా సమావేశమై చర్చించారు. మంత్రితోపాటు హాజరైన తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు సర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని కోరారు. పలు రోడ్లు, భవనాలపై చర్చించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. "నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు" అని స్పష్టం చేశారు. మరోవైపు.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తనకు ఢిల్లీ పెద్దలు హామీ ఇచ్చారని చెబుతున్నారు.

# నేను ఎవరి కాళ్ళు మొక్కను


- **తనకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు**
- **ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా..**
- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తాను ఏది మాట్లాడిన మంత్రి పదవి కోసమే అని ప్రచారం చేస్తున్నారన్నారు.. తనకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారని.. పదవుల కోసం నేను ఎవరి కాళ్లు మొక్కనన్నారు. ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా.. అవసరమైతే మళ్లీ త్యాగం చేసి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొస్తా అన్నారు. గతంలో నేను రాజీనామా చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ప్రజల వద్దకు వచ్చిందని.. అవసరమైతే మళ్లీ అంత దూరం వెళ్తానన్నారు. త్యాగమైనా, పోరాటమైనా మునుగోడు ప్రజల కోసమేన్నారు. "నేను ఏదన్న మాట్లాడితే మంత్రి రాలేదని ఇలా మాట్లాడుతున్నా అంటున్నారు.. ఎల్బీనగర్‌లో పోటీ చేస్తే నాకు మంత్రి పదవి ఇస్తా అన్నారు. నాకు వద్దు మునుగోడు ప్రజలే కావాలని ఇక్కడికి వచ్చాను. నాకు మంత్రి పదవి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెప్పాను. పదవుల వెనకాల పాకులాడాల్సిన అవసరం నాకు లేదు. నాలాంటోడికి పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుంది. అందరిలాగా పదవుల్లోకి పోయి పైరవీలు చేసి దోచుకునే వ్యక్తిని కాదు. వేల కోట్లు దోచుకునే టోళ్లకి పదవులు కావాలి. రాజగోపాల్ రెడ్డికి ప్రజలు కావాలి. మీరు పదవి ఇస్తా అని హామీ ఇచ్చారు. ఇస్తారా? లేదా? అనేది మీ ఇష్టం. నేను మాత్రం పదవుల కోసం ఎవడి ఇంటికి పోయి కాలు మొక్కి మనసు చంపుకొని దిగజారడం మాత్రం జరగదు. నా వెంట ప్రజలు ఉన్నారు. నాకు కావాల్సింది ప్రజలే.." అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# చిరంజీవి నివాసంలో నిర్మాతల భేటీ

మొదటిపేజీ తరువాయి



చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా తన నివాసంలో ప్రముఖ నిర్మాతలతో ప్రత్యేకంగా సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. ఈ భేటీలో నిర్మాతలు అశ్వినీదత్, అల్లు అరవింద్, దిల్ రాజు, సి. కళ్యాణ్, దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు డిమాండ్ చేస్తున్న 30 శాతం వేతనాల పెంపు ఎందుకు సాధ్యపడటం లేదనే వివరాలను నిర్మాతలు చిరంజీవికి వివరించారు. ఇప్పటికే తాము 10 నుంచి 15 శాతం పెంపునకు సిద్ధంగా ఉన్నామని, అంతకుమించి పెంచితే చిన్న బడ్జెట్ చిత్రాల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**నిర్మాత సి. కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ...**

చిరంజీవి నివాసంలో నిర్మాతల సమావేశం ముగిసిన అనంతరం నిర్మాత సి.కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఈ వివాదంపై చిరంజీవి విచారం వ్యక్తం చేశారని, షూటింగ్‌లు బంద్ కావడం బాధాకరమని చెప్పారని తెలిపారు. సినీ కార్మికుల సమస్యలను కూడా విని పరిష్కారానికి కృషి చేస్తానని చిరంజీవి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ సమస్యపై రెండు రోజులు వేచి చూద్దామని, అనంతరం తన అభిప్రాయాన్ని తెలియజేస్తానని చిరంజీవి చెప్పినట్టు సి. కళ్యాణ్ వివరించారు. త్వరలో చిరంజీవి సినీ కార్మిక నాయకులతోనూ భేటీ కానున్నారని, వారి వాదనలు కూడా విన్న తర్వాత ఒక పరిష్కారానికి వస్తారని ఆయన తెలిపారు. చిన్న నిర్మాతల విషయంలోనే ఈ వేతనాల సమస్య వస్తుందని, వారితో చర్చించిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటామని సి. కళ్యాణ్ పేర్కొన్నారు.

# కృష్ణగాడి.. కామ కథా చిత్రమ్!

- **లైంగిక వేధింపుల కేసులో మరో డ్యాన్స్ మాస్టర్**
- **కూతురు వరుసయ్యే మైనర్‌పై వేధింపులు**
- **పోలీసుల అదుపులో కొరియోగ్రాఫర్ కృష్ణ**
- **విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రెండో భార్య కూతురు..! వరుసకు కూతురవుతుందన్న సోయి లేదు. మైనర్ అమ్మాయి అనే జాలి లేదు. విచక్షణ మరిచి.. కామాంధుడిలా ప్రవర్తించాడు. స్టార్ హీరోలకు స్టెప్పులు నేర్పిన కొరియోగ్రాఫరే ఐనా.. తన నీచపు బుద్ధితో పరువు బజారుకీడ్చుకున్నాడు. కూతురిని వేధించడంతో తట్టుకోలేకపోయిన తల్లి.. తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కొరియోగ్రాఫర్ కృష్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పోక్సో కేసు నమోదు చేశారు. లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టైన కేసు మరవక ముందే మరో మాస్టర్ ఇలాంటి కేసులోనే ఇరుక్కున్నాడు. ఏకంగా కూతురు వరుసయ్యే మైనర్ అమ్మాయిని వేధించి అడ్డంగా బుక్ అయ్యాడు. అతడిపై తన భార్యే ఫిర్యాదు చేసింది.. ఇతను కొరియోగ్రాఫర్ కృష్ణ. ఢీ.. బేబీ జోడీ.. డ్యాన్స్ ఐకాన్ వంటి ప్రోగ్రాంలతో ఫేమ్ అయ్యాడు. యంగ్ హీరోల పాటలకు కూడా కొరియోగ్రఫీ చేశాడు. కెరీర్‌లో ఉన్నతంగా ఎదుగుతున్న సమయంలోనే తన నీచపు బుద్ధిని బయటపెట్టుకున్నాడు. తన రెండో భార్య కూతురును లైంగికంగా వేధించాడు కృష్ణ. కూతురును వేధించడం తట్టుకోలేకపోయిన తల్లి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. పోక్సో కేసు నమోదు చేశారు. భార్య.. పోలీసులకు ఫిర్యాదు చేయగానే కృష్ణ పరార్ అయ్యాడు. గాలించిన పోలీసులు బెంగుళూరులో అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులో తన అన్న ఇంట్లో తలదాచుకున్న కృష్ణను అరెస్ట్ చేశారు పోలీసులు. కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు.. కంది జైలుకు తరలించారు. అరెస్ట్ తర్వాత కృష్ణ మాస్టర్ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో యువతులు, మహిళలను పరిచయం చేసుకుని.. మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని పీఎస్‌లలో ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఓ యువతిని వివాహం చేసుకున్న కృష్ణ మాస్టర్ ఆమెకి చెందిన తొమ్మిదిన్నర లక్షలు తీసుకుని పరార్ అయినట్లు తెలుస్తోంది. మొదటి భార్యకు దూరంగా ఉంటున్న కృష్ణ రెండో వివాహం చేసుకున్నాడు. రెండో భార్యకు ఓ కూతురు కూడా ఉంది. ఈ మైనర్ అమ్మాయి పై లైంగిక వేధింపులకు దిగాడు కృష్ణ. వరుసకు కూతురు అవుతుందన్న సోయి కూడా మరిచి తన కామ బుద్ధి చూపాడు కృష్ణ. తన కూతురుపై జరుగుతున్న అఘాయిత్యాన్ని గుర్తించిన తల్లి కృష్ణను పలుమార్లు మందలించింది, హెచ్చరించింది. అయినా తీరు మార్చుకోకపోవడంతో.. పోలీసులకు ఫిర్యాదు చేసింది కృష్ణ భార్య. రెండో వివాహం చేసుకున్న యువతిని కూడా కృష్ణ ట్రాప్ చేసి వివాహం చేసుకున్నట్లు గుర్తించారు పోలీసులు. ఇండస్ట్రీలో అవకాశాల కోసం చూస్తున్న యువతిని.. ట్రాప్ చేశాడు కృష్ణ. అవకాశాలు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి 18 ఏళ్లుగా తనతో కాంటాక్ట్‌లో ఉంటూ మొదటి భార్య దూరం కాగానే కృష్ణ ఈ మహిళను రెండో వివాహం చేసుకున్నాడు.

# ఉత్తర కాశీలో జలప్రళయం

- **ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో కుండపోత వర్షం**
- **ఆకస్మిక వరదలకు కొట్టుకుపోయిన ఓ గ్రామం**
- **పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం**
- **ధారాలీ మార్కెట్ ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం**
- **సైన్యం, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు**
- **ముందుగానే అత్యంత భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ**

**ఉత్తరాఖండ్, ప్రజాస్వరం :**



దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపంలోని ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గఢ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా, ఆగస్టు 4 నుంచి ఉత్తరకాశీ, పౌరీ గఢ్వాల్, టెహ్రీ, చమోలీ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒకరోజు ముందే హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో డెహ్రాడూన్ జిల్లా యంత్రాంగం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి ధామి కూడా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి సంసిద్ధతను సమీక్షించారు. అయినప్పటికీ ఈ స్థాయిలో నష్టం జరగడం విచారకరం.

# మామ డైరెక్షన్.. అల్లుడి యాక్టింగ్!

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

మాజీ మంత్రి హరీష్ రావు మాటలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్ఎస్‌కు చులకనభావం.. చట్టసభలు, న్యాయస్థానాలంటే కూడా గౌరవం లేదని మండిపడ్డారు. న్యాయ వ్యవస్థ మీద నమ్మకం లేదని.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో నియమించిన జ్యుడిషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదని.. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయిందన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్డీఎస్ఏ మీద నమ్మకం లేదని.. మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసి ఘోష్‌ను అవమానిస్తున్నారా..? అని ప్రశ్నించారు. "ఫార్మ్ హౌజ్ లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్ లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలి. అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకొని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలి. నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పండి. మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయింది. కమిషన్ విచారణ తో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు భండారం బట్టబయలైంది. తేలు కుట్టిన దొంగల్లా.. హరీష్‌రావు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారు. మేమేం తప్పు చేయలేదని మీ పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు. చర్యలు తీసుకుంటాం అనే భయం వాళ్లను వెంటాడుతోంది." అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 172 దేశాల పౌరులకు భారత ఈవీసా

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. పర్యాటకం, పెట్టుబడులు, ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వీసా నిబంధనలను సరళీకృతం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన వివరించారు. విదేశీ పర్యాటకులను, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే 2014 నవంబర్‌లో 43 దేశాలకు ఈవీసా సదుపాయాన్ని ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. ఈవీసా దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని, విదేశీయులు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పర్యాటకులను ప్రోత్సహించే ఉద్దేశంతో 2019లో 30 రోజుల డబుల్ ఎంట్రీ ఈటూరిస్ట్ వీసాను 25 డాలర్ల ఫీజుతో ప్రారంభించామని బండి సంజయ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో (ఆఫ్‌సీజన్) పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈ ఫీజును 10 డాలర్లకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. పర్యాటకం, వ్యాపారం, వైద్యం వంటి చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం విదేశీయులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారత్‌కు వచ్చేందుకు ఈవీసా విధానం ఎంతగానో దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు రాజమండ్రి వద్ద గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీని కట్టి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సర్ ఆర్థర్ కాటన్ తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోల్చారు. కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిటీష్ పాలనా కాలంలో ధవళేశ్వరం బ్యారేజీని ఆర్థర్ కాటన్ నిర్మించారని... రైతులకు మేలు జరగాలనే ఆకాంక్షతో ఉభయ గోదావరి జిల్లాలనకు సాగునీరు అందించారని హరీశ్ కొనియాడారు. ఆ రోజుల్లోనే కాటన్ మీద బ్రిటీష్ ప్రభుత్వం హెమింగ్టన్ కమిషన్ వేసిందని... ఆ కమిషన్ కాటన్ ను 900 ప్రశ్నలు అడిగి ఎంతో కాలం వేధించిందని తెలిపారు. అయినా, చివరకు ఏం జరిగింది? ఇప్పటికీ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ నిలిచిపోయారని అన్నారు. అదే విధంగా చరిత్ర పుటల్లో తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోతారని చెప్పారు. తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని హరీశ్ అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. మల్లన్న సాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని... మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని చెప్పారు.

# కేసీఆర్ కుటుంబం బాధల్లో ఉంది

- **బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన బాలరాజు**
- **తెలంగాణ రాజకీయ పరిస్థితులు మారిపోయాయని వ్యాఖ్య**
- **తనను కాదని ప్రవీణ్ కుమార్‌కు టికెట్ ఇచ్చారని ఆవేదన**
- **గువ్వల బాలరాజు ఫోన్ కాల్ వైరల్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజీనామాపై ఈరోజు ఆయన స్పందిస్తూ... కేసీఆర్ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కేసీఆర్ కుటుంబం కొంత బాధలో ఉందని ఆయన అన్నారు. ఆ కుటుంబాన్ని తాను మరింత బాధ పెట్టదలుచుకోలేదని చెప్పారు. తెలంగాణ రాజకీయ పరిస్థితులు మారిపోయాయని... మారిన పరిస్థితుల్లో తాను జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నానని బాలరాజు తెలిపారు. ప్రజల్లో బలంలేని నాయకులను బీఆర్ఎస్ నాయకత్వం నమ్ముకుందని చెప్పారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? అని ప్రశ్నించారు. గత ఏడాదిన్నర కాలంగా బీఆర్ఎస్ లో తన ప్రాధాన్యతను తగ్గించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, బాలరాజు ఒక బీఆర్ఎస్ కార్యకర్తతో మాట్లాడిన ఓ ఫోన్ కాల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుంది లేదా పొత్తు పెట్టుకుంటుంది అనే వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశాను. అందుకే బీఆర్ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని బీజేపీలో కలవడం మంచిది. నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇచ్చారు. అది నన్ను ఎంతో బాధించింది" అని బాలరాజు అన్నట్టుగా ఆ ఫోన్ కాల్ లో ఉంది. ఏదేమైనప్పటికీ బాలరాజు రాజీనామా వ్యవహారం బీఆర్ఎస్ లో చర్చనీయాంశంగా మారింది.

# రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు

మొదటిపేజీ తరువాయి



కేసులో అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. "తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించారా?", "నిధులు ఏవైనా రాజకీయ పార్టీలకు చేరాయా?", "అధికారులకు లంచాలు ఇచ్చారా?" వంటి కీలక ప్రశ్నలను ఈడీ అధికారులు సంధించినట్టు సమాచారం. గత దశాబ్ద కాలంగా అనిల్ అంబానీ తన గ్రూప్ కంపెనీలు తీసుకున్న రుణాలను వాటి అసలు ప్రయోజనాలకు కాకుండా ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టించారనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఈ కేసులో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్ వంటి పలు కంపెనీలు ఉన్నాయి. ముఖ్యంగా 2017 నుంచి 2019 మధ్య యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న సుమారు రూ. 3,000 కోట్ల రుణాల మళ్లింపు ఒక అంశం కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ. 14,000 కోట్లకు పైగా భారీ మోసం మరో కీలక అంశంగా ఉంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గత వారం ఈడీ అధికారులు ముంబై, ఢిల్లీలోని అనిల్ అంబానీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లు, ఇతర డిజిటల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. యెస్ బ్యాంక్ రుణ మోసం కేసులో మనీలాండరింగ్ కోణంలో మొదలైన ఈ దర్యాప్తు, ఇప్పుడు మరింత విస్తృతంగా మారింది. బ్యాంకు నిధులను డొల్ల కంపెనీల ద్వారా మళ్లించి, రిలయన్స్ గ్రూప్ సంస్థలు దుర్వినియోగం చేశాయా అనే దానిపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇదే సమయంలో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కూడా అనిల్ అంబానీ గ్రూపులోని ఇతర కంపెనీలపై తనదైన శైలిలో విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాగా, అనిల్ అంబానీ విచారణను అధికారులు కెమెరాల్లో రికార్డ్ చేస్తున్నారని, విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించలేదని నివేదికలు చెబుతున్నాయి.


# కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

మొదటిపేజీ తరువాయి

కూటమిలు అధికారంలోకి రాలేదు.. కానీ, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల కోసం కార్యాచరణను అమలు చేసి ఫైనల్ గా బిల్లును తీసుకొచ్చింది. తెలంగాణలో మొట్టమొదట కుల గణన చేశారు.. ఆ తర్వాత అసెంబ్లీలో చర్చించిన తర్వాత నిపుణుల కమిటీనొ కూడా వేశారు. ఇక, అన్ని రకాలు పారదర్శకంగా సర్వే నిర్వహించి బీసీల కోసం రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లును తీసుకు వస్తే కేంద్రం ఆపిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు పేర్కొన్నారు. ఇక, బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీలకు ఢీల్లిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లు కోసం అందరూ పోరాటం చెయ్యాలని కోరారు. అదే రోజు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. కాగా, మొత్తానికి బుధవారం ఉదయం జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగుతోంది తెలంగాణ ప్రభుత్వం.

# ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు

మొదటిపేజీ తరువాయి




కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కన పెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరింది బిఆర్ఎస్. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు తెలిపారు. ముఖ్యంగా ఓట్లు తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు కోల్పో వద్దన్నారు కేటీఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలి వున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

**కేంద్ర ఎన్నికల సంఘంతో కేటీఆర్ భేటీ..**

ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘంతో కేటీఆర్, పలువురు బీఆర్ఎస్ నాయకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈవీఎంలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు సమావేశానికి వచ్చాం.. దేశంలో ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులు.. తీసుకురావాల్సిన సంస్కరణలు పై స్వేచ్ఛగా వివరించామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నారు.. ఈవీఎం ల విషయంలో అనుమానాలున్నాయన్నారు. ఓటింగ్ మిషన్లు వద్దని బ్యాలెట్ పేపర్ కి వెళ్ళాయి.. బీహార్ ఎన్నికల నుంచే బ్యాలెట్ పేపర్ ప్రవేశ పెట్టాలని కోరినట్లు తెలిపారు. ఎన్నికల్లో పార్టీలు ఇచ్చే అడ్డగోలు వాగ్దానాలు.. తెలంగాణలో వేలం పాట లాగా హామీలు ఇచ్చారని చెప్పారు. 420 హామీలు ఇచ్చారు.. చివరకు బాండ్ పేపర్ల పై రాసిచ్చారని.. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండక పోతే చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యత్వం రద్దు చెయ్యాలన్నారు. బీహార్ లో ఓటర్ల జాబితా సవరణ పై కూడా ప్రశ్నించామని.. రివిజన్ చెయ్యాలి కానీ అందరినీ విశ్వాసంలోకి తీసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. "అన్ని పార్టీలను భాగస్వామ్యం చేసి పారదర్శకంగా చెయ్యాలని కోరాం. అవసరం అయితే బూత్ లెవెల్ కమిటీలతో అఖిల పక్షాలను ఏర్పాటు చెయ్యాలి. ఓట్లు ఎందుకు తీసి వేస్తున్నారో . కారణాలు తెలపాలి. అన్ని పార్టీల సమ్మతితో చెయ్యాలి. భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు రావాలి. ఖర్చు, దొంగ హామీలు.. వంటి అంశాలపై చర్చ జరిపాం. కార్ గుర్తును పోలిన 8, 9 సింబల్స్ ను తొలగించి ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా.. భువనగిరిలో రోడ్ రోలర్ గుర్తు వల్ల మేం ఓడి పోయాం. కార్ గుర్తును పోలిన వాటిని తక్షణమే తొలగించాలి." అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు









## కార్డుల పంపిణీ.. నిరంతర ప్రక్రియ

## అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం

## రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**శామీర్ పేట ఆగస్టు 5(ప్రజా స్వరం) :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డులపై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులుగత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీసేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సాహ పడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నరు.

జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలుపుతూ, రేషన్ కార్డు దారులు లబ్ధిపొందుతున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్ల తావులేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు. అర్హులైన 3 లక్షల75వేల మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. అలాగే మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడి కైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదా అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలననే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీయల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎక్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి అప్లై చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్దిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలుకు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్దిచేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేటతం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డ, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు.





# అంగన్వాడీల్లో ప్రీప్రైమరీ విద్య ప్రారంభించాలి

## సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి

**రామాయంపేట, (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీప్రైమరీ విద్యను ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ లు పెద్ద ఎత్తున రామాయంపేట సీడీపీఓ స్వరూప రాథోడ్, తహసీల్దార్ రజనీ కుమారిలకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు సుమారు 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సేవలందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అంగన్‌వాడీల ద్వారానే సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యకు అదనపు పాఠశాలలు ప్రారంభిస్తే, మూడు నుంచి ఐదు సంవత్సరాలు విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరితే, అంగన్వాడి కేంద్రాలు ఎత్తేసే ప్రమాదం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ చిన్నారుల విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని , విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సంబంధిత పనులే కాకుండా అదనపు పనులను అంగన్వాడిలకు అప్పగించడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు గౌతం, మంజుల అంగన్‌వాడీల రామయంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ, కార్యదర్శి శ్యామల, అంగన్వాడి టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





# బీజేపీ చీఫ్‌కు ఘన స్వాగతం



**శామీర్‌పేట, ఆగస్టు 5 (ప్రజా స్వరం) :**

హైదరాబాద్ నుండి కరీంనగర్ కు బిజెపి చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు వెళుతున్న సందర్భంలో మంగళవార శామీర్ పేట మండలం మురారిపల్లి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి అల్పాహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, వంగరి వృదయ్ కుమార్, ఫిలిం బోర్డ్ మెంబర్ హైమావతి రెడ్డి మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, అశోక్ కుమార్, తుంకి భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి వరప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ ప్రసాద్ రెడ్డి, బోయినీ శివ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ శామీర్ పేట పోలీస్

**శామీర్‌పేట ఆగస్టు 5(ప్రజా స్వరం) :**

శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోమంగళవారం పెద్ద చెరువులో పడిపోయిన మృతదేహాన్ని స్వయంగా మోసి రోడ్డుపైకి తీసుకొచ్చిన పోలీసులను స్థానికులు మెచ్చుకున్నారు. ఉదయం 11 గంటల సమయంలో డయల్ 100కు ఫోన్ ద్వారా చెరువు ఒడ్డున మృతదేహం కనిపించిందన్న సమాచారం రావడంతో ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. చెరువులో పడిపోయిన మృతదేహాన్ని స్వయంగా మోసి రోడ్డుపైకి తీసుకొచ్చిన పోలీసులను స్థానికులు మెచ్చుకున్నారు. ఉదయం 11 గంటల సమయంలో డయల్ 100కు ఫోన్ ద్వారా చెరువు ఒడ్డున మృతదేహం కనిపించిందన్న సమాచారం రావడంతో ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. అక్కడ ఉన్న వారు ముందుకు రాకపోవడంతో పోలీసులే ఒక స్థానికుడి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి రోడ్డుపైకి మోసుకొచ్చారు. విచారణలో



మృతుడు రవికాంత్ రావు (38)గా గుర్తించారు. హైదరాబాద్లోని బొల్లారం ప్రాంతానికి చెందిన వాడిగా పోలీసులు తెలిపారు. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఆసుపత్రికి తరలించి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వీధి కుక్కల దాడిలో బాలికకు తీవ్ర గాయాలు

**నిజాంపేట, (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలంవీధి కుక్కల దాడిలో నిజాంపేటకు చెందిన చౌదర్ పల్లి రోహిణి కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో నుండి బయటికి వెళుతున్న క్రమంలో వెనుక నుండి కుక్కలు రోహిణి పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉద్యమానికి దిక్సూచి జయశంకర్ సార్



ఆధిపత్యశక్తులపై అతడు వీరభద్రుడు, ఆలోచనల అవసరాన్ని తెలిపిన నిబద్ధుడు, తెలంగాణ కనుగొన్న అతడు మరో బుద్ధుడు, అతడే ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, తెలంగాణను స్వప్నించి, శాసించిన మహోపాధ్యుడు జయశంకర్ సార్ వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కన్నపేట గ్రామంలో లక్ష్మీ కాంతారావు, మహాలక్ష్మి దంపతులకు 1934 ఆగస్టు 6న జన్మించాడు. హనుమకొండ లోని మర్కజీ పాఠశాలలో ప్రాథమిక విద్య నేర్చాడు. హనుమకొండ న్యూ హై స్కూల్లో మాధ్యమిక వరకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్. ఎస్. సీ వరకు చదువుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బి.ఏ పూర్తి చేశాడు. బెనారస్ విశ్వవిద్యాలయం, అలీగఢ్ విశ్వవిద్యాలయం నుండి పి.జి పూర్తి చేశాడు. జయశంకర్ సార్ సమస్యల పట్ల ఏ విధంగా స్పందించాలో, కానీ ఏ విధంగా ఉద్యమంగా తీర్చిదిద్దాలో నిరూపించే సంఘటన ఒకటి ఈయన విద్యాభ్యాస కాలంలో జరిగింది. అప్పట్లో వరంగల్ లో డిగ్రీ కళాశాల లేదు. డిగ్రీ చదవాలంటే హైదరాబాదుకు వెళ్లాలి. లెక్చరర్స్ ప్రొద్దుబలంతో డిగ్రీ కాలేజీ కావాలని విద్యార్థులు ఉద్యమించారు. అందులో మొదటి వరుసలో జయశంకర్ ఉన్నాడు. ఈ సంఘటన తర్వాత పదేళ్లకు డిగ్రీ కాలేజీ, 30 ఏళ్లకు యూనివర్సిటీ వచ్చింది. ఏదైతే డిగ్రీ కాలేజీ యూనివర్సిటీ కోసం ఉద్యమం చేసిండో అదే యూనివర్సిటీకి ఆచార్య జయశంకర్ వైస్ ఛాన్సలర్ అయ్యాడు. 1960లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టడం ద్వారా ఉద్యోగ జీవితం మొదలైంది. హనుమకొండలో ఉపాధ్యాయుడిగా నియామకమై, లెక్చరర్ గా ఆదిలాబాద్ కు పోయాడు. 197579 వరకు సీ కె ఎం కళాశాల ప్రిన్సిపల్ గా, బోర్డు మెంబర్ సేవలందించాడు. 198291 వరకు సీఫేల్ రిజిస్టర్ గా పని చేశాడు. 199194 వరకు కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా పనిచేశాడు. ఇవే కాక వివిధ ప్రభుత్వం ఉద్యోగాల్లో సంఘాల పదవుల్లో పనిచేసి తనదైన ముద్ర వేశాడు. ఇన్ని పదవుల్లో పనిచేసిన నాకు సీ. కె ఎం. కళాశాల ప్రిన్సిపల్ గా పని చేయడం ఎక్కువ తృప్తినిచ్చింది అని స్వయంగా అన్నాడు. మూడు దశలుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ కీలక పాత్ర పోషించాడు. 1952 లో ఇంటర్మీడియట్ విద్యార్థిగా తెలంగాణకు జై కొట్టి తరగతులను బహిష్కరించాడు. వరంగల్లో మొదలైన ఉద్యమం హైదరాబాద్ కేంద్రీకృతమైంది. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనకు ఎలాంటి వ్యూహాలు రచించారు జయశంకర్ కు తెలుసు.

తెలంగాణ ఉద్యమానికి మూడు దశలు ఉన్నాయి. మొదటిది భావజాల వ్యాప్తి. అది జరిగింది. రెండవది ఆందోళన కార్యక్రమం. అది కొనసాగుతున్నది. ఇక మిగిలింది రాజకీయ ప్రక్రియ అది జరగాల్సి ఉంది. దానిని పూర్తి చేయడమే ఉద్యమ కర్తవ్యం కావాలి. దానికి రాజకీయ చిత్తశుద్ధి అవసరము ఇప్పుడున్న రాజకీయ నాయకత్వం ఆ పని పూర్తి చేస్తుందని అని నేను నమ్ముతున్నాను, అని అన్నాడు. మూడు దశలో కూడా జయశంకర్ మాత్రం మరువలేనిది. అందుకే అతడు తెలంగాణ సిద్ధాంతకర్త. మొదటిది తెలంగాణ భావజాల వ్యాప్తి. అది ప్రజలలో చొచ్చుక పోయిందో జయశంకర్ ఒక రోజు ఇట్లు చెప్పిండు. "ఎందుకమ్మా తెలంగాణ అంటే? సార్ తెలంగాణ వస్తే మా పొలాలకు నీళ్లు వస్తాయి, మా పోరగాళ్ళు కొలువులు వస్తాయి. అనే భావన వారికి కలిగింది " చదువురాని ఆడవాళ్లు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకున్నాడు. జయశంకర్ విద్యార్థి, సంఘ నాయకుడు గొప్ప పరిపాలనాదక్షుడు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యశూరుడు. తెలంగాణ కోసం తెలంగాణ రాజకీయ నాయకులకు తన సహకారం అందించాడు. చెన్న రెడ్డి నుండి చంద్రశేఖర్ రావు వరకు ప్రతి ఒక్కరి రాజకీయ పార్టీకి తన మేధో శ్రమను ధరపోశాడు. అయన ఆశిన్నట్లే చివరగా రాజకీయ ప్రకీయతో నే తెలంగాణ వచ్చింది. అందరిని తన మార్గంలో నడిపించాడు. అందుకే అతడు మార్గదర్శి. తెలంగాణకు చిరునామా, తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.

రచయిత
దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట,
9963701294

## విద్యార్థులకు నైపుణ్యంతో పాటు క్రమశిక్షణ అవసరం

### లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి




**రామాయంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లారామయంపేటమండలంలోవిద్యార్థులకు నైపుణ్యంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 D వైస్ గవర్నర్ మురుసుపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో డాక్టర్ టీవీపి చారి లక్ష రూపాయల వ్యయంతో చేయించిన ఫర్నిచర్ ను విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు.. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతకు అన్ని రంగాల్లో మంచి భవిష్యత్తును చూపించే వ్యక్తి బడిపంతులు అని కొని యాడారు. విద్యార్థులు చదువు విషయంలో ఒక ప్రణాళిక బద్దంగా పోవాలని సూచించారు.. అప్పుడే వారు అనుకున్న ఆశయాలను సాధించ గలుగుతారని తెలిపారు.. ప్రపంచంలో జరుగుతున్న అన్ని విషయాల గురించి తెలుసుకోవాలని ఉద్బోధించారు.. గ్రామీణ ప్రాంతాల నుంచి యువత సివిల్ సర్వీసెస్ కు ఎక్కువగా ఎంపిక అవుతున్నారని, లైన్స్ క్లబ్ ద్వారా ప్రపంచ దేశాలను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆమె తెలిపారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన బాజీ మున్సిపల్ కౌన్సిలర్, స్థానిక లైన్స్ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు తెలిపారు. పర్యావరణ పరిశుభ్రత విషయములో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు యాదగిరి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలlo విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లైన్స్ క్లబ్ మాజీ డాక్టర్ టీవీ. పురుషోత్తమచారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ విద్యానభ్యసించాలని కోరారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి దయాగుణం ఉండాలని. అందరూ సేవా తత్పరతను కలిగి ఉండాలని కోరారు. లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తాలు మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ జిల్లా చైర్మన్ వంగరి కైలాసం, జోన్ చైర్మన్ మల్లేశం, క్లబ్బు కార్యదర్శి జీడి తిరుపతి పి ఆర్ ఓ అజ్గర్, డాక్టర్ సుభాష్ రెడ్డి, చంద్రమౌళి, దారం రమేష్, మద్దెల రమేష్, శివకుమార్, మద్దెల సత్యం, లెక్చర్లు పాల్గొన్నారు.

## వర్షా లు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట

**నిజాంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లానిజాంపేట మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి వర్షాలు లేక వేసిన మొక్కజొన్న వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ మేరకు నిజాంపేట మండలం పరిధిలోని కల్వకుంట,రజాక్ పల్లి, గ్రామాలలో వేసిన పత్తి,మొక్కజొన్న పంట ఎండిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన గురవుతున్నారు. ఈ వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నమ్మకంతో పంటలు వేసే ఆ దేవుడు కూడా రైతులపై దయ చూపడం లేదని రైతులు భగవంతునిపై వేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**శామీర్ పేట ఆగస్టు5(ప్రజా స్వరం) :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని సింగరాయిపల్లి, తూముకుంటలో పర్యటించి ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని ఆమె పరిశించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆహార పదార్థలు సమయానిక పెడుతున్నారా, రుచికంగా ఉన్నాయా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలకు ఎంద మంది విద్యార్థులు రోజువారిగా హాజరు అవుతున్నారు,మెను ప్రకారం ఆహార పదార్థలు అందిస్తున్నార,వంట గదులు నిరంతరంగా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచింరు.

## ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

**శామీర్‌పేట, ఆగస్టు 5 (ప్రజా స్వరం):**
శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన కీ. శే. వాసగౌని అశోక్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భార్య వాసగౌని అమృత గౌడ్, వాసగౌని విజయ్ గౌడ్ మయూరి దంపతులు, వాసగౌని ఇషాంత్ గౌడ్, వాసగౌని దుర్గాప్రసాద్ గౌడ్, వాసగౌని సంగీత గౌడ్, యాస్కి సత్యనారాయణ గౌడ్(మాజీ ఉప సర్పంచ్ ), వారి



కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.




## అక్రమ కట్టడాలు సీజ్ చేసిన కమిషనర్

**శామీర్‌పేట, ఆగస్టు 5 (ప్రజా స్వరం) :**
తూముకుంట పురపాలక సంఘ పరిధిలోని తూంకుంటలో రెండవ రోజు నిర్మాణంలో ఉన్న 3 కట్టడాలను సీజ్ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జ్యోతి తెలిపారు. ఇటీవలి కాలంలో ఇట్టి భవన యజమానులకు నోటీసులు జారీ చేసినా కూడా పనులు నిలుపుదల చేయకుండా పనులు కొనసాగిస్తున్నందున మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 18 ప్రకారం తూంకుంట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ నేతృత్వంలోసంబంధిత వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి నేడు తూంకుంటలోని ఏంఏం రెడ్డి కాలనిలోని విజన్ స్కూల్ బిల్డింగ్, వేంకటేశ్వర కాలనీలోని రెండు కట్టడాలను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాము చేపట్టే నిర్మాణాలకు సంబంధించి అనుమతి పొందిన విధముగా నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపట్టినా లేదా అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**నిజాంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లానిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో గల భవాని ధాబా లో కొందరు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో అధికారుల అనుమతి పొంది సోమవారం అర్ధరాత్రి నిజాంపేట ఎస్ఐ రాజేష్,తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు మంది వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది. వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వారి వద్ద 10,170/ నగదు 5 సెల్ ఫోన్లు,5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితుల వివరాలుగన్నరం వెంకట్ గౌడ్,కుంచన రాజు, వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన కాసచంద్రం,కుక్కుడు నాగరాజు,శివుల్ల నర్సింలు, కాస కైలాష్ లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా జూదం ఆడిన, ఆడడానికి అనుమతించిన క్రిమినల్ కేసులు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారానికై ధర్నా

**శామీర్‌పేట, ఆగస్టు 5(ప్రజా స్వరం) :**
యూపిఎస్పిసి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కేంద్రంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారానికై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాయస్ ఆఫ్ టీచర్ తెలంగాణ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ యూటిఫ్ రాష్ట్ర నాయకులు శ్రీ మాణిక్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షులు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార్ స్వామి రాకేష్, మైపాల్ రెడ్డి, ఉపేందర్, టీఎస్ యుటిఎఫ్ శామీర్ పేట మండల




అధ్యక్షులు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కుమార్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ పాఠశాల నుండి చేసిన ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అలియాబాద్ మున్సిపల్‌లో స్క్రాప్ వేలం

**శామీర్‌పేట, ఆగస్టు 5 (ప్రజా స్వరం) :**
అలియాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన స్క్రాప్ (పాడైపోయిన వస్తువులు)కు నిర్వహించిన బహిరంగ వేలంపాటలో 11 మంది పాల్గొనడం జరిగింది. దీనిలో అత్యధికంగా వేలంపాట దక్కించుకున్న మహమ్మద్ జావేద్ అలీ 3,27,000 రూపాయలకు స్క్రాప్ వేలంపాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ ఆఫీసర్ వేణు గోపాల్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజినీర్ సనా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీదే విజయం

**గజ్వేల్/ వర్గల్ ( ప్రజాస్వరం ) :**
రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమని వర్గల్ మండల బీజేపీ బొల్లిపల్లి తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో పోలింగ్ బైఠక్, మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి పార్టీ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటి యజమాని మొబైల్ ఫోన్ నుంచి బీజేపీకి మద్దతుగా మిస్డ్ కాల్ చేపిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. గత 11 సంవత్సరాలుగా దేశ ప్రజలకు అవినీతి రహిత సుపరిపాలన అందుతుందని అది ప్రధానమంత్రి మోడీ తోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభరి ఎల్లు రామ్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కంపరి రమేష్ లతోపాటు మాజీ బూత్ అధ్యక్షులు రామాంజనేయులు, శ్రీకాంత్, పవన్,భాస్కర్,కృష్ణ,శంకర్,మహేష్,శ్రీనివాస్, మధు కిష్టయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.









# తల్లిపాలు పెరగాలంటే ఇవి పాటించండి

బిడ్డ పుట్టిన తరవాత సుమారు 6 నెలల పాటు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలి. ఇవే బిడ్డ ఎదుగుదలకు తోడ్పడతాయి. ఇమ్యూనిటీ పెంచి ఆరోగ్యంగా ఉంచుతాయి. తల్లిపాలలో యాంటీ బాడీస్ అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి. ఇతరత్రా అనారోగ్యాలు రాకుండా చూస్తాయి. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..తల్లిపాలు చాలా సులువుగా జీర్ణం అవుతాయి. డబ్బా పాలు పట్టడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అంతే కాదు. ఆస్తమా, అలెర్జీ లాంటివి రాకుండా ఉండాలన్నా తల్లిపాలు పట్టాలి. ఇద్దరి మధ్య బాండింగ్ పెరగడంలోనూ తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొంతమందికి పాలు సరిగ్గా పడవు. ఎక్కువ రోజుల పాటు బిడ్డకు ఇవ్వడానికి వీలుండదు. అలాంటి వాళ్ల కోసమే ఆయుర్వేద ఎక్స్ పర్ట్ ఓ చిట్కా చెప్పారు.

**ఆయుర్వేద చిట్కా**

ఆయుర్వేద ఎక్స్ పర్ట్ చెప్పిన చిట్కా ఏంటంటే.. హారిత్ సంహిత. ఇందుకోసం నల్ల మిరియాలు, పిపిలీ మూల చూర్ణం అవసరం అవుతాయి. అసలు ఈ పదార్థాలేంటో తెలుసుకుందాం. నల్ల మిరియాలు తల్లికి పాలు పడడంలో తోడ్పడతాయి. అయితే..ఇప్పుడు చెప్పే మోతాదులో మాత్రమే వీటిని తీసుకోవాలి. మరీ అతిగా వాడడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా పాల ద్వారా ఇవి బిడ్డకు కూడా అందే ముప్పు ఉంటుంది. ఇక మరో పదార్థం ఏంటంటే పిప్పిలి. వీటినే పిప్పిళ్లు అని కూడా పిలుస్తారు. ఇవి కూడా మిరియాలే. కాకపోతే కాస్త పొడవుగా ఉంటాయి. వంటకాల్లోనూ అప్పుడప్పుడూ సుగంధ ద్రవ్యంలా వాడుతుంటారు. ఆయుర్వేదంలో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

**ఎలా తయారు చేయాలి**

పిప్పిళ్ల చూర్ణం ఆయుర్వేద షాపులలో అందుబాటులో ఉంటుంది. ఇక నల్ల మిరియాలు ఎలాగో ఇంట్లో తరచూ వాడుతుంటారు. ఈ రెండింటినీ కలిపి మిశ్రమంలా తయారు చేసుకోవాలి. అయితే..ఈ మిశ్రమాన్ని మరీ అతిగా వాడకూడదు. ఆయుర్వేద నిపుణుల సూచన ప్రకారం చూస్తే రోజుకి కేవలం చెంచా మాత్రమే తీసుకోవాలి. అందుకే ఎప్పటికప్పుడు తయారు చేసుకుని వాడుకుంటే మంచిది. అర చెంచా పేస్ట్ ని ఓ కప్పు పాలల్లో కలపాలి. గోరు వెచ్చగా ఉన్నప్పుడు వీటిని తాగాలి. రోజుకి కనీసం రెండు సార్లు ఇలా తాగితే మంచిది. తల్లికి పాలు పడడానికి కాసేపట్లోనే ఇలా మందు తయారు చేసుకోవచ్చు. మరి ఎలా వాడాలో కూడా తెలుసుకుందాం.

**ఎలా వాడాలంటే**

ఇప్పుడు చెప్పినట్టుగా తయారు చేసుకున్న మిశ్రమాన్ని పాలల్లో కలిపి తీసుకోవాలి. అయితే.. ఏదో కొద్ది రోజులు చేసి ఆపేయడం కాదు. బిడ్డకు పాలు ఇచ్చినన్ని రోజులు రెగ్యులర్ గా ఈ చిట్కా పాటించాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. కనీసం మూడు నుంచి నాలుగు నెలల పాటు వాడితే ఫలితాలు కనబడతాయి. ఆరు నెలల వరకూ ఎలాంటి ఇబ్బంది లేకుండా కంటిన్యూ చేయవచ్చు. అయితే..మోతాదు విషయంలో మాత్రం తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగిన ప్రతిసారీ కేవలం అర చెంచా మాత్రమే మిశ్రమం ఉండేలా చూసుకోవాలి. డోస్ మరీ ఎక్కువైతే లేనిపోని సమస్యలు వస్తాయి. ఈ చిట్కా పాటించినన్ని రోజులు ఇదే డోసేజ్ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది.

**ఇవి తినాలి**

ఆహార పదార్థాల్లో కొన్నింటిని చేర్చుకోవడం ద్వారా కూడా పాలు పెంచుకోవచ్చు. వీటిలో ముందుగా ఉండేవి మెంతులు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. బిడ్డకు పాలిచ్చే తల్లులకు ఇవే మెడిసిన్ లా పని చేస్తాయి. రోజూ మెంతుల పొడి ఆహారంలో కలిపి తినడం లేదా నేరుగా హెర్బల్ టీ లా తయారు చేసుకుని తాగడం లాంటివి చేయవచ్చు. ఇక వీటితో పాటు వాము కూడా చాలా బాగా పని చేస్తుంది. ఓ టేబుల్ స్పూన్ వామును ఓ గ్లాసు నీటిలో కలిపి వేడి చేసి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. లేదా రోజూ తాగే నీటిలో ఈ వాటర్ ని కలపాలి. అలా రోజంతా సిప్ చేస్తూ ఉండాలి. దీని వల్ల కూడా పాలు పడేందుకు అవకాశం ఉంటుంది. శతావరి కూజా చాలా బాగా పని చేస్తుంది. ఈ పొడిని నీళ్లు లేదా పాలల్లో కలుపుకుని తాగితే మంచిది.

**పాలు, గుడ్లు**

పాలు గుడ్ల ద్వారా కూడా తల్లికి పాలు పడతాయి. ఓ గుడ్డులో దాదాపు 75 కేలరీలుంటాయి. అంతే కాదు. 7 గ్రాముల మేర హైక్వాలిటీ ప్రొటీన్ ఉంటుంది. ఇవి పాలు సరిగ్గా పడేందుకు దోహదం చేస్తాయి. ఇక పనీర్ తిన్నా పాలు పడతాయి. ముఖ్యంగా వెజిటేరియన్స్ పనీర్ ని కనీసం 100 గ్రాముల మేర తీసుకుంటే బ్రెస్ట్ మిల్క్ పెరుగుతాయి. పనీరో ల్ ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, బిడ్డకి మంచి చేస్తుంది. వెల్లుల్లి కూడా పాల ఉత్పత్తికి బాగా పని చేస్తుంది. ఇందులో గలాక్టగోగ్ గుణాలుంటాయి. బ్రెస్ట్ మిల్క్ పెరగడానికి సాయపడతాయి.







# ఫ్యామిలీ లెగసీపై ఎన్టీఆర్ సంచలన వ్యాఖ్యలు

తాజాగా జూనియర్ ఎన్టీఆర్ 'ఎస్క్వైర్ ఇండియా' అనే ఒక మ్యాగజైన్‌కి ఇంటర్వ్యూ ఇచ్చాడు. అంతేకాక ఆ మ్యాగజైన్ కవర్ పేజీపై జూనియర్ ఎన్టీఆర్ ఫోటో ప్రచురించడంతో ఆయన అభిమానులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ మ్యాగజైన్‌కి ఇచ్చిన ఒక ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తనకు తన కుటుంబానికి సంబంధించిన సినిమాల లెగసీ విషయంలో ఏం జరుగుతుందో తెలియదని, తాను ఆ విషయంలో ఎలాంటి ప్లాన్స్ వేసుకోలేదని చెప్పుకొచ్చాడు. కానీ తాను చెప్పే కథలతో తనను గుర్తుంచుకోవాలనే ప్రయత్నం మాత్రం చేస్తున్నానని అన్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా తనను ఒక నటుడిగా కంటే ఎక్కువగా ఒక నిజాయితీగల మనిషిగా గుర్తించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. ఎమోషన్స్‌తో కూడిన నిజాయితీగల వ్యక్తిగా తనను గుర్తిస్తే చాలని ఆయన అన్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. టెంపర్ నుండి వరుస హిట్స్ కొడుతూ టాలీవుడ్ లో మరే ఇతర హీరోలు సాధించలేని రికార్డులను తన పేరిట నమోదు చేస్తున్నాడు ఎన్టీఆర్. RRR సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్ ను పెంచుకున్నాడు తారక్. అటు ఓవర్సీస్ లోను ఎన్టీఆర్ సినిమాలు భారీ కలెక్షన్స్ రాబడుతున్నాయి. ఇక ఇప్పుడు వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు ఈ నెల 14న రిలీజ్ కానుంది ఈ సినిమా.

# ఆ ఒక్క సీన్‌కు రెండేళ్ల ప్లాన్



'ఖైదీ', 'విక్రమ్'లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్లోనూ విశేష క్రేజ్ సొంతం చేసుకున్న కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్. రజనీకాంత్ హీరోగా ఆయన తెరకెక్కించిన 'కూలీ' సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయన పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. మరోవైపు, తన టీమ్‌తో కలిసి చిట్‌చాట్ నిర్వహించారు. వాటిలోని కొన్ని ఆసక్తికర విశేషాలివీ..

**ఆ రోజు బాధపడ్డా..**

''కూలీ' ఇంటర్వెల్ సీన్‌కు ప్రేక్షకుల స్పందన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రజనీకాంత్ సర్‌ను తొలిసారి డైరెక్ట్ చేస్తున్నా కాబట్టి ఇంటర్వెల్ బ్యాంగ్ స్పెషల్‌గా ఉండాలని నిర్ణయించుకున్నా. అందుకే దాని ప్లానింగ్ దాదాపు రెండేళ్లపాటు సాగింది. ఈ సినిమాలో శ్రుతిహాసన్ నటనను ఓ సందర్భంలో రజనీకాంత్ సర్‌కు చూపించా. ఆ సమయంలో ఏం మాట్లాడలేదు గానీ.. మరుసటి రోజు స్వీట్లు ఆర్డర్ చేసి మరీ శ్రుతికి ఇచ్చారు. సౌబిన్ షాహిర్ పెర్ఫామెన్స్‌నూ ఆయన మెచ్చుకున్నారు. ఎన్నో జ్ఞాపకాలు అందించిన ఈ సినిమా షూటింగ్ పూర్తయిన రోజు బాధపడ్డా''

**త్వరలో 'ఖైదీ 2'**

''ఎల్‌సీయూ' (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్)లో భాగంగా 'ఖైదీ 2'లో 'విక్రమ్', 'లియో'లోని పాత్రలను చూపించనున్నా. ప్రస్తుతానికి దాదాపు 35 పేజీల కథ రాశా. 'కూలీ' విడుదలయ్యాక 'ఖైదీ 2' ప్రారంభిస్తా. ఏజెంట్ టీనా (విక్రమ్ మూవీలోని రోల్)తో ప్రత్యేకంగా ఓ వెబ్‌సిరీస్ ప్లాన్ చేస్తున్నా. వేరే దర్శకుడు ఆ సిరీస్‌ని తెరకెక్కిస్తారు''

**అందుకే విలన్‌గా నటించలేకపోయా**

''శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'పరాశక్తి'లో విలన్ పాత్ర కోసం నన్ను సంప్రదించారు. ఆ మూవీ డైరెక్టర్ సుధా కొంగరను రెండు సార్లు మీట్ అయ్యా. ఆమె చెప్పిన కథ నాకు నచ్చింది. శివ కార్తికేయన్ కూడా నన్ను ప్రోత్సహించాడు. నాకూ నటించాలనే ఉందిగానీ 'కూలీ'ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో తిరస్కరించా. 'కూలీ' కంప్లీట్ అయిన తర్వాత.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో నటించేందుకు అంగీకరించా'' అని తెలిపారు.

# 7 ఏళ్లుగా హిట్ చూడని జాన్వీ కపూర్ కు లిట్మస్ టెస్ట్



ఇక జానూ పాపకు బాయ్ ఫ్రెండ్‌తో చక్కర్లు కొట్టే టైం లేదు. పెద్ది షూట్‌కు కాస్త గ్యాప్ రావడంతో ఫారెన్ ట్రిప్ ఎంజాయ్ చేసిన జాన్వీ. రీసెంట్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టింది. కాస్త గ్యాప్ దొరికితే ఇతర ఈవెంట్స్, స్పెషల్ ఫ్యాషన్ షోలతో టైమ్ పాస్ చేస్తోన్న ఈ స్టార్ కిడ్.. నెక్స్ టూ ఆర్ త్రీ మంత్స్ మాత్రం ఊపిరి సలపనంత బిజీగా మారిపోనుంది. ఎందుకంటే మేడమ్ నుండి బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు రాబోతున్నాయి. ఏడాది గ్యాప్ తర్వాత బాలీవుడ్ బిగ్ స్క్రీన్‌పై సందడి స్టార్ట్ చేసింది జాన్వీ కపూర్. పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసి కుమారి చిత్రాలతో థియేటర్లపై దండయాత్రకు రెడీ అయ్యింది. సిద్దార్థ్ మల్హోత్రా పరమ్ సుందరి జులై 25నే రిలీజ్ కావాల్సి ఉండగా పోస్ట్ పోన్ అయి ఆగస్టు 29న థియేటర్లలో రిలీజ్ అవుతోంది. ఇలా డేట్ ఎనౌన్స్ చేసిందో లేదో ప్రమోషన్లను షురూ చేశారు మేకర్స్. మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. అలాగే సన్నీ సంస్కారీ తులసి కుమారీ సెప్టెంబర్ 12 నుండి అక్టోబర్ 2కి వాయిదా పడింది. ఇక కేన్స్ ఉత్సవాల్లో ప్రదర్శితమైన హౌంబౌండ్ రిలీజ్ డేట్ లాక్ చేసుకోలేదు. దడక్ మూవీతో యాక్టింగ్ కెరీర్ స్టార్ట్ చేసిన బోనీ శ్రీదేవి తనయ జాన్వీ ఆ మూవీతో వంద కోట్లను కొల్లగొట్టింది. కానీ ఆ తర్వాత ఆ మార్క్ క్రియేట్ చేయలేకపోయింది. ఓటీటీ ఫిల్మ్స్‌కు ఎక్కువ కమిట్ కావడం.. థియేటర్లలో వచ్చిన సినిమాలు బోల్తా పడటంతో మరో బ్లాక్ బస్టర్ చూడలేదు. తెలుగులో దేవరతో భారీ హిట్ అందుకున్న అది జూనియర్ ఎన్టీఆర్ ఖాతాలోకి చేరిపోయింది. ఇక ఓన్ ఇలాకాలో ప్రూవ్ చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. బీటౌన్‌లో ఏడేళ్లుగా హిట్ చూడని జానూకు సిద్దార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్, ఫస్ట్ మూవీ హీరో ఇషాన్ ఖట్టర్లలో లక్కీ మ్యాన్ ఎవరవుతారో చూడాలి.



# నా ఫేవరెట్.. నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు

బాలీవుడ్‌లో చూడముచ్చటైన జంటల్లో కాజోల్, అజయ్ దేవ్‌గణ్ జోడీ కూడా ఒకటి. కాజోల్ ఈ రోజు (ఆగస్టు 5) తన 51వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా అజయ్ దేవ్‌గణ్ ఆమెకు ఇన్‌స్టా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోస్ట్‌తో ఆయన తనకు ఆమెపై ఉన్న ప్రేమను చాటారు. 'నీకెన్నో చెప్పాలనుంది. కానీ నేను చెప్పినా నువ్వు నమ్మవులే.. అందుకే నా ఫేవరెట్.. హ్యాపీ బర్త్‌డే' అని ఇన్‌స్టాలో విషెస్ చెప్పారు. దీనిపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తంచేస్తూ.. కామెంట్ల రూపంలో తమ స్పందనలను తెలియజేస్తున్నారు. అజయ్ దేవ్‌గణ్, కాజోల్.. ఫిబ్రవరి 24, 1999న వివాహబంధంలోకి అడుగుపెట్టారు. వారికి ఇద్దరు సంతానం. అజయ్ దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' (Son of Sardaar 2) ఇటీవలే థియేటర్లలో రిలీజై.. ప్రేక్షకుల మన్ననలు అందుకుంటోంది. ఇక కాజోల్ ఈ సంవత్సరంలో మొదట 'మా' (Maa)లో కనిపించారు. తర్వాత.. యాక్షన్ డ్రామా 'సర్ జమీన్'లో నటించారు. ఈ చిత్రం ఓటీటీ ప్లాట్‌ఫామ్.. జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అలాగే ఆమె.. యాక్షన్ థ్రిల్లర్.. 'మహారాగ్ని: క్వీన్ ఆఫ్ క్వీన్స్'లో సందడి చేయనున్నారు. అయితే ఈ చిత్రం విడుదల తేదీని నిర్మాతలు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999